తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

యూనివర్సిటీలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

చందంపేట(దేవరకొండ), మార్చి6 : వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి మాట్లాడారు. దేవరకొండ మున్సిపాలితో పాటు అన్ని గ్రామాల్లో అవసరం మేరకు తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఆర్‌అండ్‌ఆర్ భూ సేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

ఎంజీయూను సందర్శించిన కలెక్టర్

నల్లగొండ : మే-4న నీట్‌ను ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీని పరిశీలించారు. ఆర్ట్స్, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాలలను ఆమె పరిశీలించారు. నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆమె వెంట వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఉపేందర్, డీఆర్వో అశోక్‌రెడ్డి, ఎంఈఓ అరుంధతి, ప్రిన్సిపాల్ అరుణ ప్రియ, వెంకటరమణారెడ్డి ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలివ్వాలి

● డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 6: గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు కావాలని వచ్చిన వారికి వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక డీసీసీబీ కార్యాలయంలో గురువారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌల్ట్రీ రుణాల చెల్లింపు కాలపరిమితిని పెంచటంతో పాటు ఎస్ఎల్ఎమ్ స్కీం కింద అదనపు రుణాలు చేర్చాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు రుణ పంపిణీ రూ.2వేల కోట్లకు చేరుకున్నాయన్నారు. బ్యాంకు వ్యాపారం రూ.3వేల కోట్లకు చేరువలో ఉందని, ఈ ఏడాది రూ.50 కోట్ల లాభాలు ఆర్జించినట్లు తెలిపారు. సమావేశంలో పాలవర్గ సభ్యులు, సీఈఓ శంకర్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

● డీసీహెచ్ఎస్ మాతృనాయక్

రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ మాతృనాయక్

నకిరేకల్, మార్చి 6 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్ మాతృనాయక్ వైద్యులకు సూచించారు. నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, లాబోరేటరీ, ఎక్స్‌రే, లేబర్ రూమ్‌ను పరిశీలించారు. డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, రోగులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ శోభారాణి, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లో జీఓలు సవరించాలి

● సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులకు వినతి

కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నల్లగొండ, మార్చి 6: రాష్ట్రంలో 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల జీఓలు సవరించి గెజిట్ విడుదల చేయాలని, రూ.26వేల వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1.20 కోట్ల మంది కార్మికులకు వర్తించే షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లోని కనీస వేతనాల జీఓలు 2012 నుంచి పెండింగ్‌లో ఉన్నందున వాటిని సవరించాలని కోరారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గిస్తూ గెజిట్ విడుదల చేసిందని విమర్శించారు. . వినతిపత్రం ఇచ్చిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, నాయకులు అద్దంకి నర్సింహ, పోలె సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, బొంగర్ల మల్లయ్య ఉన్నారు.

ప్రకటన

నా క్లయింట్ చింతల సౌజన్య భర్త బడుగు సిద్ధు, తండ్రి శంకర్, నివాసం శ్రీ నగర్ కాలనీ, నల్గొండ టౌన్ & జిల్లా, గారు ఇచ్చు ప్రకటన ఏమనగా! నా ఇంటి ప్లాట్ యొక్క విక్రయ దస్తావేజు నెం. 124/2019, Dated: 02-01-2019, SRO-Nalgonda ద్వారా కొనుగోలు చేసినాను. దానియొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం. 3473/2005, (270.00Sq.yards=225.74 Sq.Mtrs.,) తేది:06-06-2005 SRO-Nalgonda, మా ఇంటి నుండి రామగిరి చౌరస్తాకీ బైక్ పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. కావున ఇట్టి విషయము II-టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చినాము. సదరు ఆస్తి యొక్క వివరములు ఖాళీ ప్లాట్ నెం.1 (పదమర బాగం), సర్వే నెం. 1289, విస్తీర్ణం 150.00 చదరపు గజాలు 125.41 చదరపు మీటర్లు, వార్డ్ నెం.7, బ్లాక్ నెం.9, శ్రీ రామ్ నగర్ కాలనీ, నల్గొండ టౌన్ & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ప్లాట్ నెం.2, కొప్పుల ఉష, దక్షిణం: 18'.00 వైడ్ రోడ్డు, తూర్పు: మిగతా సగం ప్లాట్ ఆఫ్ Ch.జ్యోతి, పడమర: ఇతరుల ప్లాట్ ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరమునచో తగిన ఆదారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్ లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
నల్లగొండ సెల్: 9440422393
తేది:01-02-2025

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 6: పట్టణంలోని పలు ప్రాంతాల్లో 11 కేవీ విద్యుత్ లైన్ మర్మతులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీఈ వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పద్మావతీకాలనీ, క్రాంతినగర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు

నేను అనగా కోలను సత్తిరెడ్డి, తండ్రి: కోలను రాంరెడ్డి, ఇ.నెం.3-44/3, గ్రా॥బ్రాహ్మణపల్లి, మం॥బీబీనగర్, జిల్లా: యాదాద్రి భువనగిరి-508126, నా యొక్క పాస్‌పోర్టు నందు నాపేరు కోలన్ సత్తిరెడ్డిగా ఉంది. ఇకపై అన్ని ప్రయోజనాల కొరకు కోలను సత్తిరెడ్డిగా మార్పు చేయడం జరిగింది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మడి నల్గొండ: 9182777636
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | భువనగిరి: 9182777636

పల్లె ప్రకృతి వనం బుగ్గిపాలు

● గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలిపోయిన మొక్కలు

● రూ.4.60 లక్షలతో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు

అంగోతుతండాలోని పల్లె ప్రకృతి వనంలో కాలిపోయిన మొక్కలు

కొండమల్లేపల్లి, మార్చి 6 : మండలంలోని ఆంగోతు తండా గ్రామ పంచాయతీలో ఉన్న పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడంతో మంటలు విస్తరించి ఎండి గడ్డితో పాటు 30 గుంటల విస్తీర్ణంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు సైతం కాలిపోయాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.4.60 లక్షల వ్యయంతో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. అందులో మొక్కలు నాటి సంరక్షించడంతో ప్రస్తుతం ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అయితే ప్రస్తుతం వాటిని పట్టించుకోక పోవడంతో చెట్ల మధ్యలో గడ్డి పెరిగింది. దాంతో గడ్డికి నిప్పంటుకొని మొక్కలు సైతం కాలిపోయాయి. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌కు వివరణ కోరగా బుధవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడం వల్ల మంట రాజుకొని ఆంగోతుతండాలోని పల్లె ప్రకృతి వనం మొక్కలు కాలిపోయినట్లు తెలిపారు. కాలిపోయిన మొక్కల స్థానంలో వేరే వాటిని నాటుతామని, ఉన్న వాటికి రోజు నీళ్లు పెట్టి పచ్చబడే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.

ఇండియన్ నేవీ అగ్నివీర్‌కు ఉమ్మడి జిల్లా విద్యార్థులు

ప్రదీప్, అభిషేక్

నల్లగొండ మార్చి 6: ఇండియన్ నేవీ అగ్నివీర్‌కు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. జూలైలో నిర్వహించిన ఇండియన్ నేవీ అగ్నివీర్ సీనియర్ సెంకడరీ రిక్రూట్‌మెంట్ పరీక్షలో జిల్లా కేంద్రంలోని రామయ్య డిఫెన్స్ అకాడమిలో శిక్షణ పొందుతున్న మిర్యాలగూడకు చెందిన ఎన్.అభిషేక్, మునగాలకు చెందిన కె.ప్రదీప్ ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించారు. అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థులను గురువారం డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య శ్రీనివాస్, అధ్యాపకులు సన్మానించారు.

ఆర్థిక సాయం

చిట్యాల, మార్చి 6 : గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీ ప్రకారం తన వార్డుకు సంబంధించిన ఆడబిడ్డ వివాహానికి రూ. 10,016 అందించినట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి తెలిపారు. తాను ఇచ్చిన హామీ మేరకు మేడే శ్వేత వివాహానికి హాజరై ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

రూ.26 లక్షలతో సీసీ రోడ్లు

నందికొండ, మార్చి 6 : నందికొండ మున్సిపాలిటీలోని 1,7,9,12 వార్డుల్లో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన రూ.26 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించినట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. సీసీ రోడ్ల పనులను నాణ్యతా ప్రమాణాలు చేపడుతున్నామని, 4 వార్డుల్లో 500 మీటర్ల మేర సీసీ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మిర్యాలగూడ, మార్చి 6: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన గంధం అరుణ్‌కుమార్(26) దామరచర్లలోని పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. ఈ నెల ఒకటో తేదీ ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి రెండు రోజులపాటు పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. గురువారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు రూరల్ పోలీసులకు మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

108 అంబులెన్స్ పరిశీలన

నిడమనూరు, మార్చి 6 : మండలానికి ప్రభుత్వం కేటాయించిన 108 అంబులెన్స్ వాహనాన్ని తాసీల్దార్ జంగాల కృష్ణయ్య గురువారం పరిశీలించారు. జీపీఎస్ అనుసంధానంతో అత్యవసర సేవలందించేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఈఎంటీ వెంపటి ప్రతాప్‌ను అడిగి తెలుసుకున్నారు. వాహనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు వెంట దుకాణాల తొలగింపు

మిర్యాలగూడ, మార్చి 6: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి-167 నిర్మాణంలో భాగంగా పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు గురువారం మున్సిపల్, జాతీయ రహదారి అధికారులు గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు వెంట ఉన్న పలు దుకాణాలను పోలీసు బందోబస్తు మధ్య తొలగించే పనులు ప్రారంభించారు. డివైడర్ నుంచి ఇరువైపులా 50 అడుగుల మేరా దుకాణాలకు మార్కింగ్ వేశారు. ఆ మేరకు దుకాణాల యజమానులే తొలగించుకోవాలని, లేకుంటే తామే తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు.

వరిలో సస్యరక్షణ చేపట్టాలి

కేతేపల్లి, మార్చి 6 : వరిపై ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ బి.పురుశోత్తం సూచించారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో తెగుళ్లు సోకిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. వరిలో కాండంకుళ్లు తెగులు, అగ్గితెగులు తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. కాండం కుళ్లు తెగులు నివారణకు వాలిడామైసిన్ లేదా హెక్సాకొనజోల్ లీటరు నీటికి 2 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలని, అగ్గి తెగులు నివారణకు 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్‌ను లీటరు నీటికి కలిపి పైరుపైరీ చేయాలని సూచించారు.

పాఠశాల విద్యార్థులకు యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం

● డీఈఓ భిక్షపతి

నల్లగొండ, మార్చి 6: పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి బాల శాస్త్రవేత్తలుగా తయారు చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో యంగ్ సైంటిస్ట్-2025 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత, అంతరిక్ష శాస్త్ర అనువర్తనాలపై ప్రాథమిక జ్ఞానం అందించటమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి మార్చి-23వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను https://jigysa.gov.in వెబ్‌సైట్లో సమర్పించాలని సూచించారు. ఈ ఏడాది జనవరి-1 నాటికి 9వ తరగతి చదువుతున్న వారు అర్హులని తెలిపారు. గత సంవత్సరం ఎనిమిదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా 50 శాతం, ఆన్‌లైన్ క్విజ్ ప్రతిభకు 10 శాతం, సైన్స్ మేళాలో పాల్గొన్న వారికి 10శాతం, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్‌లో భాగస్వాములైన వారికి 5 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న వారికి 15 శాతం అదనంగా అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని, సెల్ 9848378845కు సంప్రదించాలని కోరారు.

పాడి రైతులకు రుణాల పంపిణీ

రైతులకు రుణాలు అందిస్తున్న అధికారులు

చిట్యాల, మార్చి 6 : కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 26 మంది పాడి రైతులకు మంజూరైన రూ.22 లక్షల రుణాలను గురువారం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వంశీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే మొదటి సారిగా చిట్యాలలో కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు మంజూ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ జీవీ రమేశ్, సహాయ సంచాలకుడు డాక్టర్ సయ్యద్ ముస్తాక్ ఖాద్రి, ఎస్‌బీఐ మేనేజర్ వరప్రసాద్, చిట్యాల, ఉరుమడ్ల పశువైద్యాధికారులు వి.అభినవ్, అమరేందర్, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ కర్నాటి చెన్నారెడ్డి పాల్గొన్నారు

పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలి

● సంఘం మండలాధ్యక్షుడు కోట రఘునందన్

మర్రిగూడ(నాంపల్లి), మార్చి 6 : హైదరాబాద్‌లో ఈ నెల 9న నిర్వహించే పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మండలాధ్యక్షుడు కోట రఘునందన్ కోరారు. గురువారం మండలకేంద్రంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేతినిండా పనిలేక అర్థాకలితో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు గోలి కృష్ణ, సంగం గణేశ్, గుర్రం శ్రీరాములు, భరతయ్య, వెంకటేశ్వర్లు, పాపయ్య, విజయ్, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కనల్‌లో యూనియన్ బ్యాంక్ ప్రారంభం

నల్లగొండ సిటీ : కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కరరావు, తాసీల్దార్ పద్మ, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్ రాజేశ్వరి, రాజేశ్, రఘురాం, బీఆర్ఎం కోటేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ మోహన్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

● రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ రూరల్, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నదని రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదును చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుపై పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్య, పద్మావతి, గురవయ్య, పెద్దులు, శ్రీనివాస్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ వాసికి ఓయూ డాక్టరేట్

పీహెచ్‌డీ అందుకుంటున్న శ్రీనిఖిల

నీలగిరి, మార్చి6: ఓయూ కామర్స్ విభాగంలో నల్లగొండకు చెందిన కందిబండ శ్రీనిఖిలకు డాక్టరేట్ లభించింది. కోఠీలోని చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో పార్ట్ టైం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శ్రీనిఖిల అదే విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నజియా సుల్తానా పర్యవేక్షణలో 'పంటలు, పశువుల భీమాకు సంబంధించి ఎంపిక చేసిన బీమా కంపెనీల మార్కెటింగ్ పద్ధతులపై రైతుల దృక్పథం' అంశంపై చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ ఆమెకు పీహెచ్‌డీ పట్టాను అందించింది.

బీఆర్ఎస్ నాయకుడికి నోముల భగత్ పరామర్శ


లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు, మార్చి 6 : మండలంలోని గుంటిపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు మర్రి శంకర్ కుటుంబాన్ని గురువారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పరామర్శించారు. శంకర్ మాతృమూర్తి మర్రి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న భగత్ శంకర్ నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్, నాయకులు బొల్లం రవియాదవ్, మెరుగు రామలింగయ్య, పోతెపాక సైదులు, మెండె సైదులు, యాదగిరి, విజేందర్, జాజుల జానయ్య, నారాయణ, భాస్కర్, సత్యనారాయణ, ప్రభాకర్ ఉన్నారు.

మాజీ ఎంపీటీసీకి కూసుకుంట్ల ..

మునుగోడు : మండలంలోని కొరటిల్ గ్రామ మాజీ ఎంపీటీసీ బీరప్ప మాతృమూర్తి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి కుంటంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● డీఎస్పీ భిక్షపతిరావు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ భిక్షపతి రావు,అధికారులు

మర్రిగూడ, మార్చి 6 : విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ పి.భిక్షపతిరావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుపై శ్రద్ధ పెట్టి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. గంజాయి సరఫరాకు సంబంధించిన వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ సీఐ సామ్యా నాయక్, స్థానిక ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, హెచ్ఎం కళా శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష్మయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

తిరుమలగిరి(సాగర్), మార్చి 6: మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన బాషం లక్ష్మయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి లక్ష్మయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, నాయకులు కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యంరెడ్డి, నెమలి దుర్గారెడ్డి, కట్టా ప్రభాకర్‌రెడ్డి, జలంధర్ రెడ్డి, రావుల కొండల్, రావుల ఆంజనేయులుయాదవ్ ఉన్నారు.

పెండింగ్ భూ దరఖాస్తులను పరిష్కరించాలి : ఆర్డీఓ శ్రీదేవి

రెవెన్యూ అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

మర్రిగూడ,మార్చి 6 : భూ సమస్యలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీఓ శ్రీదేవి సూచించారు. గురువారం స్థానిక తాసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాలపై అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. సమావేశంలో తాసీల్దార్ బక్క శ్రీనివాసులు, డీటీ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ